వొచ్చు" అన్నది, అమ్మాయి.

"సరే. మూడు నాలుగులు ఎంత?" అన్నాను.

కొంచెం సేపు ఆలోచించి- "ఇంకా నాలుగోయెక్కం చెప్పలేదు" అన్నది. మూడో ఎక్కం చెప్పారని వొప్పుకున్నది.

"నాలుగు మూడులు ఎంత" అనిఅడిగాను.

"తొమ్మిది" అని వెంటనే చెప్పింది. అమ్మాయి చదువుకు నవ్వొచ్చింది. అయితే లెక్కలు ఎంతవరకొచ్చో పరీక్షిద్దామని"రూపాయికి ఎన్ని బేడలు?"అన్నాను.

లోలోపల గుణించుకొంటున్నది. "బేడకు ఒక్కగుడ్డు. అర్థరూపాయికి నాలుగు గుడ్లు వొచ్చినవి. రూపాయికిఎన్ని అర్థరూపాయలు?"

"కోడిగుడ్లేమిటే?" అన్నాను కోపంగా.

"కోడిగుడ్డు బేడ. నిన్న అర్థరూపాయి యిచ్చి పంతులమ్మగారు కోడిగుడ్లు తెమ్మంటే నాలుగు వొచ్చినవి"అన్నది అమ్మాయి.

"నిన్నెందుకు తీసుకురమ్మంది కోడి గుడ్లు" అన్నాను నేను.

"రోజూ తెచ్చేది నేనే. నాకు కోడిగుడ్డు వండటం కూడా చాతనానే అమ్మా! రోజూ పంతులమ్మగారు నా చేతనే వండిస్తుంది. చాపలు కూడా నా చేతనే చట్టిలో కడిగిస్తుంది. చాపలు కూర వండటం యింకా నేర్వలేదు" అనివుత్సాహంతోఅంటున్నది అమ్మాయి. నాకు అపరిమితమైన కోపమూ, నవ్వూ ఒక్కసారే కలిగినయ్.

"ఇంకా పంతులమ్మగారు ఏంచేయిస్తుంది" అన్నాను.

"పిల్లని ఎత్తుకుంటాను ఎప్పుడూ. కూరగాయలు తరుగుతూంటాను"అన్నది.

"ఇంతేనా పంతులమ్మ చెప్పే చదువు" అన్నాను. అమ్మాయికి కూరలు వండటం చేతనానంటే సింతోషించలేక.

"ఆఁ!"అన్నది అమ్మాయి. నిజం చెప్పేసి వూరుకుంది.

కొంచెం సేపట్లో మా వారు వొచ్చారు ఆఫీసునుంచి. "అమ్మాయిని యింటి దగ్గర అట్టిపెట్టావే. ప్రయివేటుకుపోనీకుండా"అన్నారు.

అమ్మాయి చదువును గురించి యేం చెప్పేది మా వారితో?

కథానిక

దమ్మిడీకి పనికిరాని దద్దమ్మ

యం. సూరి

అంతకుముందు నాకున్న అనుమానం, ఈ మధ్య జరిగిన ఒక విచిత్ర సంఘటనతో అద్దకం అంటినట్లు మెదడుకు వూడకుండా అంటింది. అదేమి టంటారా? అది బట్టల దోపిడిలోని రంగు ఫిరాయింపు.

నేను చేస్తున్న వుద్యోగం చేతి కందటానికి పడ్డ చిక్కులన్నీ చెప్పాలంటే చాట భారత మౌతుంది. అసలు ఇంతకాలంనుండి రేషను కార్డు దొరికేందుకే దుర్లభమై దొంగ మార్కెటుతో మాడిపోతున్నానంటే ఇంకవున్న విషయాలన్నీ చెబితే మీరే, వునూరుమంటారు.

ప్రతివాడు "ఏమిట్రా ఎప్పుడూ చింపిరి పేలికలతోనే పనికివస్తావు" అనే వాండ్లు. అమావాస్యకు ఆటిడుపులాగా ఒక్కరోజు సెలవుదొరికితే మళ్ళీ సెలవరకు సంసారాన్ని సవరించుకోవాలి. అంతకూ ఒకనాడు వీలుచేసుకొని ఎన్నాళ్ళనుండో కంట్రోలు బట్ట కొందామని దాచుకొన్న పైసలతో బజారు అంగెళ్ళకెళ్ళి "కంట్రోలు బట్ట వుందా?" అని అడిగేశా. "రేషను కార్డు వుందా?" అని సమాధానం వచ్చింది. వుందంటే ఏమంటారో అనుకొని "ఆ" అన్నా. "బట్ట అయిపోయింది. బోర్డు కనపట్టంలా" అని పొమ్మన్నట్లు పలికారు.

నేనుకొనే చొక్కా బట్టకు మార్కెటుకెళితే నవ్వుతాలుగా వుంటుందనకొని, మళ్ళీ

ఇంటికి వెళితే చింపిరి పేలికలవల్ల వూగ్లో వాండ్ల నోళ్లల్లో నలగవలసి వస్తదని మార్కెట్టుకే వెళ్ళా. బట్టలన్ని కదలేసి, తిరగేసి చూస్తుంటే అన్నింటిమీద అచ్చుగుద్దిన రేట్లు వున్నాయి. దొరకనే దొరికింది. కంట్రోలుబట్ట అనుకొని "వెల ఎంత" అని అడిగేటప్పటికి అచ్చుగుద్దిన రేటుకు అందకుండా చెప్పారు. "ఇకేమిటీ! బ్లాకుమార్కెట్టా?" అని ఒక్క దఫాగా దబాయించా. "బ్లాకు మార్కెటు కాదండీ, ఇది బజారు మార్కెట్టు"అని పైగా "ఎప్పుడూ ఇంతే" అనేసరికి నాకు వళ్లంతా మండింది. ఇంత పబ్లిగ్గా దొంగతనం, దొరతనంగా సాగుతుంటే ప్రభుత్వం కనీసం దీనినైనా ఆపలేకపోయిందే!" అని లోలోపల ఆలోచనలో పడ్డా. అంతలో అనుకోకుండానే దుకాణాదార్లంతా బట్టలన్ని చంకనేసుకొని దొంగదారిన, దూసుకుంటున్నారు. ఇదేమిటని కలియ చూసేటప్పటికల్లా అడుగడుక్కి పోలీసులు అగపడుతున్నారు. అందరిని పట్టి, చిక్కిన గుడ్డంతా సీలుచేసి తీసుకెళ్లారు. బట్ట పంపిణిలో ప్రభుత్వ ధివాళ కోరు విధానం మీద వ్యతిరేకత ఒక్కసారిగా ఆగి, ఆశలు చిగురించినయ్. ఈదెబ్బతో దొంగమార్కెట్ ధ్వంస మవుద్దనుకుని మురిసిపోయా. అక్కడే ఒక దుకాణారు కనబడితే, "వీళ్లు మమ్మల్ని ఏం చేస్తారు?" అని అర్థంకాని వాడిలాగా అడిగా. "వీళ్ల మొఖం. మిమ్మల్ని ఏం చేస్తారు. సంగతంతా తేల్చుకుంటాంగా" అని కోపంతో కసురుకున్నాడు. దానితో నా ఆశలకు హంస పాది పడింది.

మళ్ళా రెండవ రోజు విశ్వప్రయత్నంమీద వీలుచేసుకొని, పోయినవాండ్లు పోగా వున్నవాళ్ళన్నా వున్న రేటుకు ఇస్తారని మార్కెటు మొఖం చూసేటప్పటికి నిన్నటి వాండ్లంతా ఒక్కడైనా చీరుపోకుండా వుండేటప్పటికి మతి చెడి మాంద్యంలో పడ్డా. నిన్న దుకాణాదారు పల్కిన పలుకు గుర్తొచ్చింది. పబ్లిక్ మార్కెటంతా బ్లాకుబ్లాకుగానే సాగుతుంది. ఇక ప్రభుత్వంమీద పట్టరాని కోపంవచ్చింది. చేతికందిన అన్యాయాన్ని అణచలేని ప్రభుత్వ పాలనే పాడుదని, దొంగతనంమీద దాడి చేయలేని ప్రభుత్వం శుద్ద దండుగనుకొన్నా.

ఒక రోజు తీరిక దొరికినందున తీరుబడిగా బజార్లో టికానావేసి బట్టల బాధను గురించి బాతాఖాని కొడుతున్నా. దండగ ప్రభుత్వాన్ని గూర్చి దుయ్యబడుతూ వూకదంపుడుపన్యాసంతో వుతికి ఎండేస్తున్నా. దారిన పోయే జనమంతా చేరి వింటున్నారు. ఏ అడ్డు ప్రశ్న లేకుండా ఆనందిస్తున్నారు. అంతలో అందరి వెనకనుండి ప్రశ్న ఒకటిపైన ఒకటి పడేటప్పటికి వుపన్యాసం కొస్తా ఆగిపోయింది.

"ఏమండోయ్! మీరు చాలా గొప్పవారండీ."

"ఏవరికంటే?" అని లోలోపల సంతోషించా.

"తెలియనివాళ్ళకంటే."

"ఎందుకని?" అని, లేతకోపంతో మళ్ళీ అడిగా.

"ఎందుకంటారేం, పని కట్టుకొని ప్రభుత్వంపైవిరుచుకపడటంకాక? బట్టదొరక్కనా? మార్కెట్టుకెళ్ళి చూడండి కంట్రోలు రేటుకు కరువులేకుండా కావలసినంత బట్ట. పైపెచ్చు అందరికి తెలియజేయటానికి అన్నిచోట్ల తోరణాలు కట్టివుంటే, మీరు ఎవరిని మోసం చేయటానికండీ, గవర్నమెంటుమీద గప్పాలు"అని ఒక్కవరస పలికించినంతసే అందరి ముందు దమ్మిడీకి పనికిరాని దద్దమ్మనయ్యా. చివరకు "చూపిస్తారా" అంటూ చల్లగా జారుకుంటూంటే నాగౌరవమంతా గంగలో పోయింది.

అక్కడినుండి అర్థగజపు అడుగువేస్తూ నిజమెంతో కనుక్కుందామని మార్కెటుకెళ్ళి చూస్తేనిగదా, వారు చెప్పినమాటలు అక్షరం తాటికాయంత అక్షరాలతో మార్కెట్టంతా అలంకరించి వుంది. ఎవరి నడిగినా కంట్రోలు రేటుకు కావలసినంత బట్ట అంటున్నారు. ప్రతివాడు పిలుపుమీద పిలుపులతో రమ్మని కేకవేస్తున్నారు. ఆ ఆర్భాటమంతా చూసేటప్పటికి చచ్చినవాడిని చూస్తే రాబందులకైనా కరుణ కలుగుద్దనుకొన్నా. ప్రజలే ప్రభుత్వం, ప్రభుత్వమే ప్రజలు అనుకొని ఇంతవరకు ఇదిలించిన ఇదిలింపులు నిష్ప్రయోజనమనుకొని నిందించుకున్నా. ఇంక చింపిరి పేలి

కలు పోయి తెల్లపుల్లంగా తిరగవచ్చు ననుకొని ధరలన్నిటిలో ఇదివరకే కొసి ఎడపోసిన ఘటాన్ని కొవటంవల్ల బట్టవంక చూపిస్తూ "ఈ బట్ట మూడు గజాలియ్యవయ్యా!" అన్నంతనే వాడు "మీదే తోలి భోణండీ" అంటూ చమత్కారంగా చించి చేతికిస్తూ "ఆరు రూపాయలివ్వండి" అని దుకాణాదారు గొంతువిన్నంత నా గుండె నీరయి, అయిస్ అయింది. పొరపాటున పలికుంటాడేమో అనుకొని "అదేమిటయ్యా గజం రూపాయేగా? ఇంతలోనే మసిపూసి మారేడుకాయ చేస్తే ఎట్లా" అని నా వేళాకోళమంతా దొలక పోసేటప్పటికి "అబ్బే! మార్పేమీ లేదండీ" అంటూనే చించిన బట్టను చేతిలోంచి లాగ్కొని, ఇదివరకు మేమమ్మిన ధర రెండు రూపాయలు, ఇప్పుడు కూడా కంట్రోలు ధర రెండే" అని నావంక నిలువునా చూచి నవ్వుతూ కంట్రోలు ముద్ర చూపేటప్పటికి నా మొఖం మాడిపోయి మాకుడైంది. కాని వాడు నవ్వును చూసి వళ్లంతా వేడెక్కి ఒక్క వురుమురిమా. అంతకీ వాడు ఆగక చేతులు నావైపు చూపిస్తూ పిచ్చివాడిలాగా నవ్వుతుంటే అందరూ దాన్నే లంకించుకునే టప్పటికి నా బుర్రంతా బరువై నోటివెంట మాటరాలేదంటేనమ్మండి! ఇంక అక్కడ ఆగలేక ఆశలన్నీ ఆడుగంటి చింపిరి పేలికలతోనే ఇంటికి చేరా. అప్పటినుండి లాభాలు గుంజే రంగు ఫిరాయింపుల, రంగంతా అర్థమయిందంటే ఆశ్చర్య మేముంది.

"పొగాకును అధికంగా సండించి

డాలర్లు సంపాదించండి"

లోకపార్టీ విదేశాంగ వైఖరి

"వెంపా"

"నారద" వ్రాస్తూవ్రాస్తూ క్షణంలో "సరుకు లేని పత్రికకు త్రైవర్ణ ముఖచిత్రం" అని పూరుకున్నాడు. అతడే "సరుకులేని రాజకీయ పార్టీలకు ఉజ్వల నామం" అని అంటాడేమోనని చూచా; కాని అతడాపని చేయలేదు. ఒక ప్రక్కన అతిసుందరమైన నామధేయం పత్రికలకు పెట్టడం కోసం ఎడిటర్లు తల మునకలౌతుంటే మరోప్రక్క రాజకీయ నాయకులు పార్టీ పేరుచూచి వోటర్లు వోట్లను తనుకే గుమ్మరించడానికివీలుగా ఆకర్షణీయమైన నామధేయాన్ని నియమించడంలో సతమత మౌతున్నారు.

యీవేళ "ప్రజా జాతీ సేవ, అనేది ఒక యిన్సూరెన్సు వ్యాపార సంస్థ" లాంటిది. దీన్ని కొంతమంది జాతీయవాదులు సంఘటితపడి తమ తమ పలుకుబడిని షేర్లగా వేసి ప్రారంభించడం మొదలౌతుంది. అయితే ఆ వ్యాపార సంస్థకు ఎవరు మేనేజింగు డైరెక్టర్లు? అనే సమస్య వచ్చేసరికి జుట్టుపట్లు ప్రారంభం కావటం, ఎవరి కుండ వారిదేనని తడికలు అడ్డు కట్టుకోవటంలాంటి సంఘటనలు వేలకు వేలు. కాగా యీ ఇన్సూరెన్సు కంపెనీ బిజినెస్ షరతులేమిటనే ప్రశ్న రావటం సహజం. దీని తరఫున చాలామంది యేజెంటులుంటారు. వీరు మామూలుగా ఇన్సూరెన్సు యేజెంట్లు పోయి "మీ పాలసీ మాకిస్తారా?" అని పీడించుకొని తిన్నట్లు యీ సంస్థ యేజెంట్లు కూడా మీ ఓట్లు మా పెట్టెలో వేయండి అని పీడించుకొనితినటం మామూలైంది. యెలాగైనా మెజారిటీ ఓట్లు ప్రోగుచేయాలనేది పరమలక్ష్యం. అయితే వీరు పాలసీదారుకు చెప్పేలాభాలేమిటయ్యాఅంటే, "మీకు కూడూ గుడ్డా అతి చౌకచేస్తాం, దున్నేవాడిదే భూమి, భాషారాష్ట్ర విభజన" లాంటి మొదలగునవి.

సేవ అంటే సామాన్యుని నీరస స్థితినిచూచి ఆవేదనపొంది అప్పుడున్న ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఆ పీఠిమానిసికి వెంటనే తగు సౌకర్యాలు చేకూర్చటం. ఆ విధంగా యే ప్రజా సేవకుడు పనిచేస్తాడో అతగాడిని వోటర్లంతా